# చెప్పేటందుకే....

దాసం వెంకటరావ్

వేదికమీద ఉపన్యాసం జోరుగా సాగుతున్నది. మన రాష్ట్రంలో ఒక ముఖ్య నాయకుడు శ్రీ రామిరెడ్డిగారు "అఖిల భారత కులతత్వ నిర్మూలన సభలో ప్రసంగిస్తున్నారు.

"....కాబట్టి ప్రియజనులారా! మన మంతా కులతత్వ నిర్మూలనకై కలసి కట్టుగా కృషిచేయాలి. కులాంతర వివాహాలను బాగా ప్రోత్సహించాలి దాని వలన కులబేధాలను కొంతవరకు తగ్గించ వచ్చు. నేను ముఖ్యంగా చెప్పబోయే దేమిటి అంటే, ముందుగా మన పేర్లలో కులాలను తెలిపే రెడ్డి, రాజు, నాయుడు, చౌదరి మొదలగు పేర్లను తొలగించుకో వాలి. కాబట్టి జనులారా...." ఉపన్యాసం అలా సాగిపోతూనే వుంది. ప్రజలంతా శ్రద్ధగా వింటున్నారు. గొర్రెల మంద లాగ తలలూపుతున్నారు. ఆహా!ఎంతటి నగ్నసత్యాన్ని చెపుతున్నాడీ మంత్రిగారు అనుకుంటున్నారు. అప్పుడే ప్రేక్షక జనులలో చాలామంది తమ పేర్లలో కులాలను తెలిపే గుర్తులను తొలగించు కోవడానికి నిశ్చయించుకున్నారు కూడ.

* * *

అది ఆ నాయకుని నివాస గృహం. తన తోటి మంత్రులతో శ్రీ రామిరెడ్డి గారు ఏదో విషయం గూర్చి ముచ్చటించుకుంటున్నారు. అందులో కొత్తగా మంత్రివర్గంలో చేరిన ఒక కుఱ్ఱ మంత్రి గారికి, శ్రీ రామిరెడ్డిగారి మాటలలో ఎంత నిజాయితీ వుందో పరీక్షించాలని పించింది.

"చూడండి రామంగారు .... అంటూ ఏదో చెప్పబోయాడు కుఱ్ఱ మంత్రిగారు శ్రీ రామిరెడ్డిగారి నుద్దేశించి.

"ఎవరోయ్ రామంగారు" అన్నారు. శ్రీ రామిరెడ్డిగారు కుఱ్ఱమంత్రిని గుఱ్ఱుగా చూస్తూ.

"తమరి నేనండి. సాయంత్రం తమరు తమ ఉపన్యాసంలో సెలవిచ్చారు కదండీ. కులతత్వ నిర్మూలన జరగా లంటే ముందుగా మన పేర్లలో కులాన్ని తెలిపే గుర్తులను ముందుగా తొలగించు కోవాలని. అందుకే మీ పేరులో మీ కులాన్ని తెలిపే "రెడ్డి" పదాన్ని తొల

ంచి సింపుల్‌గా రామంగారు అని పిలి
'ను. అన్నాడు కుట్టుమంత్రిగారు అమా
యకంగా ముఖంపెట్టి.

ఆ ప్రధాన నాయకుడు సదరు శ్రీ
'మిరెడ్డిగారు కుట్టు మంత్రిని చూచి
దహాసం చేసి.

"చూడు నాయనా! నువ్వు నిన్న
'క మొన్న పదవిలో కొచ్చావు. రాజ
యానుభవం బొత్తిగా లేక అలా
న్నావు. సాయంత్రం జరిగింది కుల
త్వ నిర్మూలన సభ. గనుక, అందుకు
ంబంధించి నాలుగు మాటలు చెప్పాలి
కనుక అలా అన్నాను. కాని నేను ఆ
రిస్తాననలేదే! నా పేరులో నా కులాన్ని
తెలిపే సదరు రెడ్డి పదం లేక పోవడం
తలకాయలేని మొండెంలా బ్రతకట
లాంటిది. మనం యిటువంటి సలహాలన్నీ
ప్రజలకు చెప్పేటందుకేగాని, ఆచరి
టానికి కాదు తెల్సిందా" అన్నారు.

ఆ మహానాయకుని రాజకీయ పరిజ్ఞ
నానికి. కుట్టుమంత్రితోపాటు మిగిలి
వారందరూ నోరెళ్ళబెట్టి చూస్తూ ం
పోయారు.


1979 సంవత్సరంలో కూడ మంత్రాలకు

చింతకాయలు రాల్తాయా?

రాల్తున్నాయి-చూడండి

"ఇమాన్"

మంత్రం పఠించండి!

మీకు శాస్త్రోక్తముగా తయారైన ఆయుర్వేద ఔషధములు లభిస్తాయి అంతేకాదు! సరసమైన ధరలకు లభిస్తాయి ఆయుర్వేద ఔషధములు కొనేటప్పుడు "ఇమాన్" గుర్తుకొరకు చూడండి.

తయారీ:

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్

దూబగుంట నివాస్, విజయవాడ-520002.